01ATP13FF_01ATP13FF.qxd 13-11-2022 PM 10:47 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 14 నవంబర్ 2022 పేజీలు : 04

కూల్చటం, కాల్చటమే వైసీపీ రాజకీయం

- ఆందోళన చెందవద్దు అండగా ఉంటాం పిజేఆర్‌కు చంద్రబాబునాయుడు భరోసా

టైలరింగ్ కేంద్రం అగ్ని ప్రమాదంపై చంద్రబాబుకు వివరిస్తున్న పిజేఆర్ ఆయన బృందం

పామిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

కూల్చటం కాల్చటమే వైసీపీ రాజకీయమని తెలుగుదేశంపార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్వజమెత్తారు. టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆదివారం ఆపార్టీ కేంద్ర కార్యాలయం నందు అధినేత చంద్రబాబునాయుడును కలిశారు. పామిడి మండలంలో గజరాంపల్లి వ్యాల్లీ గ్రీన్ గార్మెంట్ టైలరింగ్ శిక్షణా కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రమాదంపై చంద్రబాబునాయుడు పెరుమాళ్ళ జీవానందరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో బాగంగా ప్రతిపక్ష నాయకులపై దాడులు, పార్టీ కార్యాలయాలను కూల్చటం, కాల్చటమే పనిగా పెట్టుకుని ధుర్మార్గపు చర్చలకు పాల్పడుతోందన్నారు. మహిళలకు ఉపాధి కల్పించటానికి గజరాంపల్లిలో నెలకొల్పిన టైలరింగ్ కేంద్రాన్ని రాజకీయ వేధింపులు కక్షతో తగుల పెడుతారా.. ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. అధైర్య పడవద్దు పార్టీ మీకు అండగా ఉంటుందని పిజేఆర్‌కు భరోసా ఇచ్చిన చంద్రబాబునాయుడు ట్రస్టు సేవా కార్యక్రమాలను ఎవ్వరూ ఆపలేరని తెలుగు తమ్ముళ్ళను అడ్డగించలేరన్నారు. వ్యాల్లీ గ్రీన్ గార్మెంట్ టైలరింగ్ కేంద్రం అగ్ని ప్రమాద సంఘటన దృశ్యాలను చూపిస్తూ జరిగిన నష్టాన్ని పిజేఆర్ ట్రస్టు సిఈఓ బండారు మణికంఠ చంద్రబాబునాయుడుకు వివరించారు. టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలు, బాదితుల ఆవేదనను సంఘటనా స్థలంలో చిత్రీకరించిన వీడియోలను జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ నాయుడు చూపించారు. వ్యాల్లీ గ్రీన్ గార్మెంట్ టైలరింగ్ శిక్షణా కేంద్రం అగ్ని ప్రమాదంపై ట్విట్టర్ వేధికగా స్పందించిన టిడిపి అధినేత చంద్ర బాబు నాయుడును పెరుమాళ్ళ జీవానందరెడ్డి కలిసి ప్రమాద ఘటనపై వివరించటం గమనార్హం.

జగనన్న కాలనీపై రాజకీయం సరికాదు

జగనన్న కాలనీలో ఇళ్లను పరిశీలించి, లబ్దిదారులతో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలోని కురాకులతోట సమీపంలో గల జగనన్న కాలనీని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆకస్మికంగా పర్యటించి నేరుగా లబ్దిదారులతో మాట్లాడి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నిరుపేద సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకాన్ని చేపట్టడం జరిగింది. ఉచితంగా స్థలం ఇచ్చి, ఇళ్లు నిర్మించే బాధ్యతనూ ప్రభుత్వమే తీసుకుందన్నారు. కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం లబ్దిదారులను ఎంపిక చేస్తోంది. పేదలకు సొంత గూడు కల్పిస్తున్న ప్రభుత్వానికి పేదలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్న తరుణంలో పేదల కోసం ఇళ్లను కాదు ఊళ్లను నిర్మించే బృహత్తర కార్యక్రమంపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు.

యుద్ధానికి చాలా టైం ఉంది..

ఇప్పుడు పాదయాత్ర రైతుల కోసం...

- పాదయాత్రను అడ్డుకుంటే వెనక్కు తగ్గే ప్రసక్తి లేదు - కేసులు పెట్టినా.. జైలుకు పంపినా రైతుల కోసం వస్తాం
- ఈ బటన్ ముఖ్యమంత్రి ఒక్కసారి రైతుల వైపుచూడాలి - ప్రభుత్వం, వైసీపీ నేతలపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం
- రామగిరిమండలంలో పాదయాత్రకు అనూహ్య స్పందన - వేలాదిగా తరలి వచ్చిన రైతులు, టీడీపీ శ్రేణులు

పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

భారీ వర్షాల వలన ఎంత మంది రైతులు నష్టపోయారో తెలుసుకోలేని అసమర్థస్థితిలో ప్రభుత్వం ఉందని మాజీ మంత్రిపరిటాల సునీత అన్నారు. రైతుల కోసం తెలుగు దేశం కార్యాలయంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గంలో మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన పాదయాత్ర 2వ వారం రామగిరి మండలంలో కొనసాగింది. ఆదివారం జరిగిన పాదయాత్రకు రైతుల నుంచి అనూహ్య స్పందన కనిపించింది. ఉదయం గరిమేకలపల్లి నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఎం.సి.పల్లి, తిమ్మాపురం, పెద్దకొండాపురం, చిన్న కొండాపురం, మక్కిగనవారిపల్లి, పెదయ్యగారి కొట్టాల, పేరూరు డ్యాం కాలనీ నుంచిపేరూరు వరకు సాగింది. సుమారు 18 కిలోమీటర్ల మేర పాదయాత్ర జరిగింది. ప్రతి గ్రామంలో రైతులను కలుపుకుని వారికి జరిగిన పంట నష్టంను, ప్రస్తుతం పంటల పరిస్థితి అలాగే ప్రభుత్వం నుంచి అందుతున్న సాయం గురించి ఆరాతీశారు. చాలామంది రైతులు వాణిజ్య పంటల సాగుకు డ్రిప్ పరికరాలు సప్లై చేయలేదనే ఆవేదనతో పాటు ఈ ఏడాది ఇన్సురెన్స్ విషయంలో చాలా అన్యాయం జరిగిందన్న విషయాన్ని సునీత దృష్టికి తీసుకెళ్లారు. పంట నష్టం అంచనా వేయడానికి వ్యవసాయశాఖ సిబ్బంది వచ్చారా అన్నది ఆరాతీశారు. పాదయాత్ర అనంతరం సాయంత్రం పేరూరులోని డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి రైతుల సమస్యల మీద వినతిపత్రం అందజేశారు.

రైతుల కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధం.. మాజీ మంత్రి పరిటాల సునీత

రైతుల సమస్యల్లో ఉన్నప్పుడు వారి కష్టాలు తెలుసుకునేందుకు నేను పాదయాత్ర చేస్తుంటే.. ఎమ్మెల్యే అనుమతులు ఇవ్వొద్దని పోలీసులకు చెబుతున్నారని పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. తానేమైనా యుద్ధాలు చేయడానికి వెళ్తున్నానా.. లేక గొడవలు చేయడానికి వెళ్తున్నానా అంటూ సునీత ప్రశ్నించారు. రైతుల సమస్యలు తెలుసుకోవడం వారికి అండగా నిలబడటం ప్రతిపక్షాలుగా మాకు బాధ్యత ఉందని, పాదయాత్రను ఆపాలని చూస్తే మేము వెనక్కు తగ్గమని హెచ్చరించారు. పోలీసులు కేసులు పెట్టినా, జైలుకు పంపినా మేము పాదయాత్ర చేసి తీరుతామని యాత్ర ప్రారంభసమయంలో సునీత స్పష్టం చేశారు. పోలీసులంటే మాకు కూడా గౌరవమని, వారు పరిధి దాటి వ్యవహరించినప్పుడే విమర్శలు ఉంటాయన్నారు. భారీ వర్షాలతో రైతులు నష్టపోతే ప్రజా ప్రతినిధులు ఒక్కరైనాపట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పంటలను చూస్తే ఎంత నష్టపోయారన్నది తెలిసేదని సునీత అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో పంట నష్టం వివరాలు కూడా లేకపోతే వాటి ద్వారారైతులకు ఏం భరోసా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ బటన్ ముఖ్యమంత్రిగా మారారని, కనీసం రైతుల కష్టాను తెలుసుకునే పరిస్థితుల్లో లేరన్నారు. మరోవైపు ఈ ఏడాది ఇన్సురెన్స్ ఇచ్చామని ఘనంగా చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు ఒక్కసారి గ్రామాల్లోకి వచ్చి చూడాలన్నారు. ఒక్కో ఎకరానికి 20 నుంచి 30 వేలు పెట్టుబడి అయితే.. ఇన్సురెన్స్ 2 వేలు గరిష్టంగా నాలుగు వేలు వచ్చిందన్నారు. తాజాగా భారీ వర్షాల కారణంగా వేరుశెనగ, టమోటా, మిర్చి, బొప్పాయ ఇతర ఉద్యాన పంటలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 30 నుంచి 50వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాను క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అంశాలతో ప్రభుత్వానికి రైతుల తరుపు లేఖ రాస్తామని సునీత తెలిపారు.

నది ఇసుకను దోచుకుంటున్న వైసీపీ నాయకులు

- అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణా - ఆగని వైసిపి నాయకుల అక్రమ ఇసుక రవాణా

అక్రమంగా తరలిస్తున్న ఇసుక, కుప్పలుగా నిల్వ చేసుకున్న దృశ్యాలు

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

కణేకల్లు, నవంబర్ 13 ప్రభాతవార్త

వేదావతి నది ఇసుకను వైసీపీ నాయకులు అడ్డు అదుపు లేకుండా దోచుకుంటున్నారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడతూ.. కణేకల్లు మండలంలో పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. కణేకల్ పట్టణ శివారులోని ఆక్వాడక్ట్ దిగువ ఉన్న ఫారెస్ట్‌లో పెద్దఎత్తున పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమార్కులు పెద్ద ఎత్తున అక్రమంగాఇసుక తరలిస్తున్నారు. ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు దర్శనమిస్తున్నాయి. అడ్డుగా ఉన్న చెట్లను తొలగిస్తూ దారిని ఏర్పాటు చేసుకుని ప్రతిరోజు ఉదయం నుంచి రాత్రి వరకు అక్రమ ఇసుక రవాణా చేస్తూ బార్డర్లు దాటిస్తున్నారు. మార్కెట్‌లో ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక ధర 3500 పలుకుతోంది. ఎద్దుల బండి ఒకట్రిప్పు దూరాన్ని బట్టి వెయ్యి రూపాయలు పలుకుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిరోజు అక్రమార్కులు వందల సంఖ్యలోట్రిప్పులు తరలిస్తూ లక్షలాది రూపాయలు దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. అభివృద్ధి పనులు ముసుగులో అక్రమార్కులు ఇసుక దోపిడి చేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తూ.. జెబులునింపు కుంటున్నారు. వైసిపి నాయకులు ఇంత పెద్ద ఎత్తున ఇసుక దందా జరుపుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంపై సాక్షాత్తు ప్రతిపక్ష నాయకుడు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. కణేకల్లు మండల కేంద్రం లోని దిగువ గేరులో ప్రముఖ బంగారు షాప్ వ్యాపారవేత్తకి చెందిన ప్లాట్లలో అక్రమార్కులు పెద్ద ఎత్తున ఇసుక డంపింగ్ చేశారు. అబ్బురపరిచే విధంగా ఇసుక డంపింగ్ కనిపిస్తుంది. అధికార పార్టీకి చెందిన పలువురు నాయకులకు కూడా ఇసుకను డంపింగ్ చేసి అక్కడ నుంచి వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున డంపింగ్ చేసిన అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వేదవతి, హగరినది ఉధృతంగా ప్రవహించడంతోపాటు ఇసుక పెద్ద ఎత్తున కొట్టుకు వచ్చింది. ఈ నేపత్యంలో ఇసుకాసులకు ఇది ఒక పెద్ద వరంగా మారింది. నదిలో నీరు ప్రవహించడంతో ఇసుక రీచ్‌లు నిలిచిపోయాయి. దీంతో ఇసుకకు మంచి డిమాండ్ పెరిగింది. అధికారుల కళ్ల ముందే పెద్ద ఎత్తున ప్రతిరోజు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లతో తరలిస్తున్నా ఎటువంటి చర్యలు తీసుకోక

పేదవారికి నేనున్నానంటూ ఖరీదైన వైద్యం

- ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిభిరం
- పెరుమాళ్ల జీవానందరెడ్డి

పెరుమాళ్ల జీవానందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

పేద ప్రజలకి నేనున్నానంటూ వారి ఆరోగ్యం బాగుండాలనే ఉచిత వైద్య శిభిరం నిర్వహించినట్లు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లుమండలం నల్లగొండ గ్రామంలో పీజేఆర్ సోషల్ సర్వీస్ సంస్థ వ్యయస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆధ్వర్యంలో అమీలియో ఆసుపత్రి కర్నూలు వారిచే ఉచిత మెగా వైద్య శిభిరం ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి విచ్చేసిన జీవానందరెడ్డికి గ్రామ ప్రజలు శాలువాతో సన్మానించి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జీవానందరెడ్డి శిభిరాన్ని పరిశీలించి వైద్యం కోసం చుట్టు పక్కల గ్రామల నుంచి వచ్చిన వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆధైర్య పడకండి ఇక్కడ వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైతే అమెలియా ఆసుపత్రి తీసుకెళ్లి ఆపరేషన్లు కూడా చేస్తామన్నారు. 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. అనేక రకాలైన వ్యాధులతో అనేక ఇబ్బందులు పడుతున్న వారికి ఉచితంగా ఈ శిభిరంలో జనరల్ మెడిసిన్, గుండె జబ్బులు, కంటి వైద్యం, గర్భిణీ, స్త్రీల సమస్యలు ఉచితంగా పరీక్షలు, కంటి శుక్లము, కంటి పై పొర ముదిరిన ఉచితంగాకంటి ఆపరేషన్లు, కంటి శుక్లము, కంటిపై పొర అవసరమైన వాళ్లను ఆదివారం ఆపరేషన్ల కోసం ఆసుపత్రికి బస్సులో తీసుకుని వెళ్లామని తెలిపారు. ఎక్కువ ప్రజలు సమస్యలుమంచి నీరు లేక అనారోగ్య పాలవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాగభూషణ్, అడ్వకేట్ రమేష్‌బాబు, మాజీ సర్పంచు చంద్రమౌలి(బాబు), జి.గోవింద్(వైస్ సర్పంచు), వెంకటేష్, షరీఫ్, రామదాస్, సూది, కుంటి ప్రసాద్, బాల రంగప్ప, శీన, కనక రాయుడు, శావన్న శీనప్ప, ముసలిరెడ్డి, తెలుగు యువత జిల్లాప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, మారుతి వరప్రసాద్‌రెడ్డి, రామలింగారెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, శ్రీరాములు, నాగిరెడ్డి, జైపాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, హనుమంతరెడ్డి, హరికృష్ణారెడ్డి, హరీష్, పాలాక్షిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రాజేష్, మక్బుల్, బాషా, టీ స్టాల్ మున్నా, వెంకటేష్, హరీష్, నరేష్, రాజు, అశోక్, పీజేఆర్ ట్రస్టు సభ్యులు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలకు మేలు చేస్తుంటే సైంధవుల్లా అడ్డుపడుతున్న ప్రతిపక్షాలు

- పేదలకు ఇళ్లు కట్టిస్తుంటే.. ప్రతిపక్షాలకు కన్నీళ్లు - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటి, నవంబర్ 13 ప్రభాతవార్త

పేదల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీలు సైంధవుల్లా వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. నగరంలోని 9, 10 డివిజన్లలో ఆదివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక కార్పోరేటర్లు లక్ష్మిదేవి, దేవిలతోకలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సం దర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నేడు ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాల ప్రతినిధులు కూడా వస్తుండటం ఇందుకు నిదర్శనం అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు మారినా ప్రజలకు మేలు చేస్తున్న ఘనతను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే సాధిస్తున్నారన్నారు. గతంలో పేదలకు ఇళ్ల నిర్మాణానికి సబ్సిడిని మాత్రమే అందించే వారన్నారు. నేడు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఇళ్ల స్థలాలు అందించి ఇంటినిర్మాణాలకు చేయూతనందిస్తున్నారన్నారు. నేడు ఇళ్ల నిర్మాణాలపై విష ప్రచారం చేస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ నాడు టిడిపిలో భాగస్వామ్యంగా ఉండి పేదలకు ఎందుకు ఇంటి స్థలాలు ఇప్పించ లేక పోయారని, ఎందుకు వాటిపై ప్రశ్నించ లేక పోయారన్నారు. ప్రజా సంక్షేమం కంటే చంద్రబాబు సంక్షేమమే పవన్ కళ్యాణ్‌కు ముఖ్య మని విమర్శించారు. చంద్రబాబునాయుడు కూడా పవన్ కళ్యాణ్‌ను ఇన్వర్టర్‌లా తాత్కాలికానికి వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఆగవని ఆయన స్పష్టం చేశారు. అదే విధంగా అనంతపురం నగరంలో కూడా గత పాలకులు అభివృద్ధిని విస్మరించారన్నారు. ప్రధానంగా మురికి వాడల అభివృద్ధిని నాటి పాలకులు పట్టించుకోలేక పోయారని విమర్శించారు. నగరంలో పేదలు అధికంగా నివశించే రెండు, 8, 9, 10 డివిజన్లలో దశల వారీగా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కె ట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, మైనార్టీ ఫైనాన్స్ నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, శ్రీదేవి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, వైసీపీ నేతలు తిరుపాల్‌రెడ్డి, గంగాధర్, గోపాల్‌మోహన్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, కార్పోరేటర్లు లీలావతి, సుజాత, సుమిత్రలతోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

నవంబర్ 16న శ్రీభాగ్ సత్యగ్రహ దీక్ష

- పార్టీలకతీతంగా వేలాదిగా పాల్గొనండి - రాయలసీమ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలి
- రాయలసీమ అభివృద్ధిని కాంక్షించని వారంతా సీమ ద్రోహులే - అవసరమైతే ఎన్నికలను బహిష్కరించడానికి కూడా ప్రజలు సిద్ధం కావాలి - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జేఏసి పిలుపు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జేఏసి కన్వీనర్ రామిరెడ్డి, పాల్గొన్న కెవి.రమణ తదితరులు

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెల 16వ తేదిన శ్రీభాగ్ ఒడంబడిక చేసుకున్న రోజును పురస్కరించుకుని, వెనుకబడిన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం శ్రీభాగ్ ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూఅనంతపురం నగరంలోని శ్రీకల్లూరు సుబ్బారావు లలిత కళాపరిషత్ ప్రాంగణంలో బుధవారం ఉదయం 10 గంటలకు సత్యగ్రహ దీక్ష చేపడుతున్నట్లు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ (నాన్ పొలిటికల్) పిలుపునిచ్చింది. ఆదివారం అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్‌లో జేఏసి కన్వీనర్ ఆలూరు రామిరెడ్డి, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి (ఏవిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన విలేకర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 1937 నవంబర్ 16న శ్రీభాగ్ ఒడంబడిక జరిగిందన్నారు. ఈ ఒప్పందం జరిగి ఇప్పటికీ 85 సంవత్సరాలు కావస్తున్నా అమలుచేయకుండా పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ముఖ్యంగా జలవనరుల విభజన, ప్రాజెక్టులు, విద్య, వైద ం, ఉద్యోగ, ఉపాధి వంటి అనేక రంగాల్లో రాయలసీమ ప్రాంతం తీవ్రంగా నష్టపోయిందని పేర్కొన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన అనంతరం, కర్నూలు రాజధానిగా ఉన్న రాయలసీమ ఆరాజధానిని కూడా కోల్పోయి, హైదరాబాద్ రాజధానిగా ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా రాయలసీమ ప్రాంత నేతలు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పటికీ ఈ ప్రాంతాన్ని ప్రణాళిక బద్దంగా, దూరాలోచనతో అభివృద్ధి చేసి ఆదుకున్న దాఖలాలు లేవని అభిప్రాయ పడ్డారు. ఇప్పుడు హైదరాబాద్ రాజధానిని కూడా కోల్పోయి మరోసారి దగాకు గురైందన్నారు. కేంద్రీకృత విధానాల వల్ల ఈ విధమైనటువంటి నష్టాన్ని రాయలసీమ అనుభవించాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. మద్రాస్‌రాష్ట్రం నుంచి విడిపోయిన సందర్భంలో భవిష్యత్తులో రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని గుర్తించిన నాటి పెద్దలె శ్రీభాగ్ ఒడంబడిక ద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్ప డాలని కోరారన్నారు. శ్రీభాగ్ ఒడంబడిక కమిటీలో అనంత పురం జిల్లాకు చెందిన కల్లూరు సుబ్బారావు, పప్పూరు రామాచార్యులు వంటి వారు కూడా ఉన్నారన్నారు. వారు ఆశించిన మేరకు వారి ఆశయాలకు అనుగుణంగా శ్రీభాగ్ ఒప్పందం అమలు జరగడం లేదన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో సీమవాసులు ఏకతాటిపై రాకుంటే భవిష్యత్తు తరాలు తీవ్రంగా నష్టపోతాయని, విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి కోసం వలసలు వెళ్లాల్సిన దౌర్భాగ్యం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు రాబోయే ప్రమాదాన్ని గుర్తించి ఈ ఉద్యమాన్ని ఇంటింటా ప్రజా ఉద్యోంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 16వ తేది చేపడుతున్న సత్యాగ్రహ దీక్ష కార్యక్రమానికి పార్తిలకతీతంగా ప్రజలందరూ విచ్చేసి జయప్రదంచేయాలని వారు పిలుపునిచ్చారు. అభివృద్ధి వికేం ద్రీకరణ సాధన జేఏసి కో కన్వీనర్ సి.హనుమన్న, కోర్ కమిటీ సభ్యులు లలిత కళ పరిషత్ చైర్మన్ గాజుల వెంకటసుబ్బయ్య తదితరులు మాట్లాడారు. విలేకర్ల సమావేశంలో జేఏసి కోర్ కమిటీసభ్యులు సీనియర్‌జర్నలిస్టు కేపీ కుమార్, యువ సాహితీవేత్త అప్పిరెడ్డి హరినాథరెడ్డి, ఎంపిడిఓ నాగరాజు, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులురెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు రామాంజినేయులు, కుళ్లాయిస్వామి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథస్వామి రథోత్సవం

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

హిందూపురం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

పట్టణంలోని గుడ్డం రంగనాథస్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామికి అర్చనలు, హోమాలు, తదితర పూజలు నిర్వహించి పల్లకిలో ఊరేగించారు. రథోత్సవానికి పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోవిందశర్మ, ఇఒ నాగేంద్రుడు, ఆలయ కమిటీ సభ్యులు జెపికె రాము, గౌరిశంకర్, కమిటీ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

సంజీవరెడ్డి (ఫైల్‌ఫోటో)

హిందూపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ జూమాకులపల్లి గ్రామానికి చెందిన సంజీవరెడ్డి (19) అనే యువకుడు ఆదివారం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి దంపతుల కుమారుడైన సంజీవరెడ్డి కియా పరిశ్రమలో పనిచేసేవాడు. కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని తండ్రి పోలీసులకు తెలిపాడు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో వ్యక్తి శవం : హిందూపురం రూరల్ దేవరపల్లి గ్రామానికి చెందిన రామాంజినప్ప (52) అనే వ్యక్తి ఆదివారం సంతేబిదనూరు చెరువులో శవమై తేలాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు రామాంజినప్ప ఇంటి నుండి నాలుగు రోజుల క్రితం వెళ్లిపోయాడని మృతుడు గతంలో పలుమార్లు ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఈ క్రమంలో చెరువులో శవమై తేలాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు వున్నారు.

ఉచిత గుండె వైద్యశిబిరం

హిందూపురం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి

హిందూపురం రూరల్ ఎం.బీరేపల్లి గ్రామంలో ఆదివారం రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుండె వైద్య నిపుణులు లక్ష్మీనరసింహారెడ్డి ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో పంచాయతీ పరిధిలోని ప్రజలకు గుండెజబ్బు, బిపి, షుగర్, థైరాయిడ్ తదితర జబ్బులను పరిశీలించిన వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బీరేపల్లిలో 53వ వైద్యశిబిరం నిర్వహించడం జరిగిందన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లు విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను అధ్యక్షులు ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ ఆదేశాల మేరకు ఈ నెల 14 నుండి 20వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి మల్లికార్జున తెలిపారు. ఇందులో భాగంగా 14న గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, నాగభూషణం, వెంకటరమణప్ప తదితరును స్మరించుకోవడం, 17న కవిసమ్మేళనం, 18, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముగింపు రోజు విజేతలకు బహుమతులు ప్రదానం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

అమరాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలో తమ్మిడేపల్లి గ్రామంలో ఘనంగా ఆదివారం మహర్షి వాల్మీకి జయంతి వేడకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. అలాగే వాల్మీకి ఉత్సవ మూర్తిని రంగురంగుల పూలతో సుందరంగా అలంకరింపజేసి గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి సంఘం కార్యదర్శి అనిల్‌కుమార్, గౌరవ అధ్యక్షులు సురేష , అధ్యక్షులు హనుమంతరాయప్ప, ఉపాధ్యక్షులు నాగభూషణ్, కార్యదర్శి శివానంద, రామప్ప, గుండప్ప, నాగరాజు, సిద్ధేష్, రాఘవేంద్ర, హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

లేపాక్షి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం నుండి 20వతేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి జయసింహరాజు ఆదివారం తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు ఎస్ఆర్ రంగనాథన్, పోతూరి నాగభూషణంలను స్మరించుకోవడం, 17న కవిసమ్మేళనం, 18, జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న మహిళా దినోత్సవం, 20న డిజిటల్ గ్రంథాలయం గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం జరుగుతుందని గ్రంథాలయ అధికారి తెలియచేశారు.

ఘనంగా లక్ష్మీదేవి వార్షికోత్సవం

అగళి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి రజక సోదరులు ఆ వీధిలో ఏర్పడిన పురాతన లక్ష్మీదేవస్థానంలో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. లక్ష్మీదేవి మూల విరాట్‌ను రంగురంగు పూలతో విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా అలంకరించారు. వేకువ జామునే హోమాది కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం మహామంగళ హారతి, పంచామృతాభిషేకంతోపాటు పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నసంతర్పణం చేశారు. స్వామి పూజకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. లక్ష్మీదేవి వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా జడ్పిటిసి ఉమేష్ హాజరై లక్ష్మీదేవి ఆశీర్వాదాన్ని పొందారు.

ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన ప్రైవేటు బస్సు

-ఇద్దరికి తీవ్రగాయాలు - ఒకరికి స్వల్పగాయాలు

ప్రమాదంలో గాయపడిన వారు

లేపాక్షి, నవంబర్ 13 ప్రభాతవార్త

లేపాక్షిలోని నవోదయ ఎదురుగా కొడికొండ చెక్‌పోస్టు, హిందూపురం ప్రధాన రహదారిలో ఓ ద్విచక్రవాహనాన్ని ప్రైవేటు బస్సు ఢీ కొనడంతో రొద్దం మండలంలోని కొట్టాలకాలనీకి చెందిన ఎర్రస్వామి, యశ్వంత్, అనిత ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి ఓ ప్రైవేటు వాహనంలో తరలించినట్లు రూరల్ సిఐ వేణుగోపాల్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హిందూపురం నుండి ప్రైవేటు బస్సు ఇదే మార్గంలో వెళుతున్న సమయంలో లేపాక్షి నవోదయ సమీపంలో ద్విచక్రవాహనం కుడివైపుకు వెళుతుండగా దీనిని గమనించని బస్సు డ్రైవర్ ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఎర్రస్వామికి తలకు తీవ్రగాయాలై ముక్కులో చెవిలో రక్తం రాగా, యశ్వంత్ కుడికాలు విరిగింది. ఎర్రస్వామి కుమార్తె హిమబిందు నవోదయలో చదువుతూ ఆదివారం కావడంతో కుమార్తెను చూడడానికి కుటుంబసభ్యులతో వచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. సిఐ వేణుగోపాల్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన బస్సు డ్రైవర్ పరారీలో వున్నట్లు తెలిపారు.

మానవత్వం చాటుకున్న నవోదయ సిబ్బంది : తమ విద్యార్థి తల్లిదండ్రులు ప్రమాదంలో గాయాలు పాలై రోడ్డు మీద స్పృహ లేక పడి వుంటే వెంటనే ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయుడు వలి తమ సొంత వాహనంలో గాయాలపాలైన వారిని హిందూపురం ఆసుపత్రికి తరలించారు. విద్యార్థికి తోడుగా వారి వెంట మహిళా ఉపాధ్యాయులు వెళ్లడం వారి పెద్ద మనసుకు అక్కడ వున్న పిల్లల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

నేటి నుండి గ్రంథాలయ వారోత్సవాలు

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

అమరాపురం, నవంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు సోమవారం నుంచి గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ ఇబ్రహీం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 20 తేదీ వరకు ప్రతి నిత్యం స్థానిక గ్రంథాలయం నందు వివిధ కార్యక్రమాలతో వారోత్సవాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానికి సిబ్బంది నాగరాజు, వీరకేతరాయ పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన అఖండ భజన

అఖండ భజన ముగింపు కార్యక్రమం

పుట్టపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త

భగవాన్ శ్రీసత్యసాయి బాబా సన్నిధి పుట్టపర్తిలో అఖండ భజన కార్యక్రమం ఆదివారం సాయంత్రం మహామంగళ హారతితో ఘనంగాముగిసింది. శనివారం సాయంత్రం ప్రారంభమైన ఈ అఖండ భజన కార్యక్రమం 24 గంటల పాటు నిర్విఘ్నంగా కొనసాగింది. లోకకల్యాణార్థం ప్రతి యేటా నవంబర్ నెలలో జరిగిన శ్రీసత్యసాయి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అఖండ భజన కార్యక్రమం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపం నందు ఆనవాయితీగా నిర్వహిస్తూ వస్తున్నారు. భగవాన్ బాబా 97వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈ యేడాది దేశ విదేశీ సాయి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున సాయికుల్వంత్ సభా మందిరంను, సత్యసాయి మహాసమాధిని పుష్పాలంకరణతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి విద్యార్థులు, దేశ విదేశీ సాయి భక్తులు శేషంగా పాల్గొన్నారు. సత్య దివ్య వైభవాన్ని కీర్తిస్తూ సాయి నామస్మరణతో పుట్టపర్తి పులకించి పోయింది. కరోనా కారణంగా దాదాపు మూడు సంవత్సరాల అనంతరం ఈ కార్యక్రమం జరగడంతో పుట్టపర్తికి పూర్వవైభవంగా సంతరించుకుంది. ఆదివారం సాయంత్రం 06:00 గంటలకు బాబా మహాసమాధి వద్ద మహామంగళహారతితో అఖండ భజన కార్యక్రమం పూర్తిగావించబడింది. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ ప్రతినిధులు, సాయి భక్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్త కనకదాస జయంతి మహోత్సవం

జ్యోతులను మోస్తున్న టిడిపి నాయకురాలు సవితమ్మ

రొద్దం, నవంబర్ 13 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర ం రొద్ద మండలం కోగిర గ్రామం సరిహద్దున కర్నాటలోని అప్పాజి పల్లి గ్రామంలో శ్రీ భక్త కనకదాస జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర కురబ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ సవితమ్మ ద్వాకా రామాంజినేయులు, అడదాకుల పల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్, రిటైర్డ్ జడ్జి వేణుగోపాల్, వెంకటేష్, పావగడ శేషగిరి, కౌన్సిలర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ ఆంజినేయులు, రామచంద్రప్ప, వీర చిన్న, కురుబ కులస్తులు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుబల ఆరాధ్య దైవం గురువు శ్రీ భక్త కనదాస చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ సవితమ్మ జ్యోతులను మోస్తూ భక్తిని చాటుకున్నారు.

విలేకరి మాతృమూర్తి ఆదెమ్మ మృతి

రొద్దం, నవంబర్ 12 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం విలేకరి సోముశేఖర్ మాతృమూర్తి తల్లి ఆదెమ్మ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాధవనాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, మాజీ ఎంపిపి నరసింహులు, తిరుపాల్‌నాయుడు, అక్బర్, కిష్టప్ప, సిద్దప్ప, సుబ్రమణ్యం, రామాంజినేయులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆమె భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు.

పుట్టపర్తి నూతన డిఎస్‌పిగా యశ్వంత్

పుట్టపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త

పుట్టపర్తి డిఎస్‌పిగా పదవీ బాధ్యతలు చేపడుతున్న తంగిరాల యశ్వంత్

పుట్టపర్తి అర్బన్ డిఎస్‌పిగా తంగిరాల యశ్వంత్ ఆదివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో పదవీ విరమణ చెందిన డిఎస్‌పి రామకృష్ణయ్య తరువాత సుమారు ఏడు నెలలుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఆ స్థానంలో బాలాజీ జిల్లా పుత్తూరు నుండి బదిలీపై తంగిరాల యశ్వంత్ పుట్టపర్తికి వచ్చారు. అక్కడ ఆయనకు అర్బన్ సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, పోలీస్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ, భగవాన్ తస్యసాయి బాబా జన్మించిన పుట్టపర్తిలో విధులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలు, సాయిభక్తుల సమన్వయంతో శాంతి భద్రతలు కాపాడుతామన్నారు.

జగనన్న కాలనీలు పరిశీలించిన జనసేన నాయకులు

జగనన్న కాలనీల్లో నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన నాయకులు

బుక్కపట్నం రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిలుపుమేరకు మండల కేంద్రమైన బుక్కపట్నంలోని జగనన్న కాలనీలను జనసేన నాయకులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అల్లాడి జయరాం మాట్లాడుతూ, పేద ప్రజలకు ఇళ్ళు అంటూ ముఖ్యమంత్రి కనీసమౌళిక సదుపాయాలు కల్పించలేదు కానీ జగనన్న హరివిల్లు అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. జగనన్న కాలనీల్లో ఇంత వరకు కొన్ని నిర్మాణాలకు నోచుకోనే లేదని, ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.1.80 లక్షలు ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోవని, రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటాగా ప్రజలకు ఇళ్ళ నిర్మాణాలకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జగనన్న కాలనీలు తామే నిర్మించి ఇంటి తాళాలు లబ్ధిదారులకు అందిస్తామని నాడు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ఏమైందని వారు ప్రశ్నించారు. ఇప్పుడు తక్షణం ప్రతి ఇంటికి కనీసం రూ.5 లక్షల రూపాయలుకేటాయించి ప్రజల కష్టాలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి శ్రీనివాసులు, మేకల ఈశ్వర్, తలారి పెద్దన్న, పూలశివప్రసాద్, గందోడి సతీష్, డాక్టర్ క్రాంతి కుమార్, సూరిరాయల్, కరుణాకర్, సల్లప్ప, రవికుమార్, అనిల్‌కుమార్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడ్డెర్ల సంఘ రాష్ట్ర యువజన అధ్యక్షులుగా తిరుపతేంద్ర

పుట్టపర్తిటౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

తిరుపతేంద్రను సన్మానిస్తున్న వడ్డెర సంఘం నాయకులు దృశ్యం

ఏపి సమైక్య వడ్డెర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులుగా పుట్టపర్తికి చెందిన తిరుపతేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర అధ్యక్షులు వడ్డె శివయ్య నుండి నియామక పత్రం అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సంఘం నాయకులు పూలమాలలతో సత్కరించారు. అనంతరం తిరుపతేంద్ర మాట్లాడుతూ, సంఘం బలోపేతానికి వడ్డెర్ల అభివృద్ధి, సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తనను ఈ పదవిలో నియమించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

షటిల్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 13, ప్రభాతవార్త ప్రతినిధి

భగవాన్ సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకొని పుట్టపర్తిలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ నందు గెలుపొందిన విజేతలకు ఆదివారం శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ నందు డబుల్స్ నందు 33 జట్లు పాల్గొనగా, సింగిల్స్‌లో 20 మంది పాల్గొన్నారు. ప్రారంభ మ్యాచ్‌లను పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీదర్ రెడ్డి, ఇంటెలిజెన్స్ డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డిలు కలసి ప్రారంభించారు. ఈ టోర్నీ నందు డబుల్స్‌లో పుట్టపర్తికి చెందిన సామకోటి శివసాయి, సి.ప్రకాస్ రెడ్డిలు విజేతలుగా నిలువగా, ముదిగుబ్బకు చెందిన ఎం.గోవిందనాయక్, జి.టి.మనోజ్ క్రిష్ణలు రన్నరప్‌గా నిలిచారు. అలాగే సింగిల్స్ నందు విజేతగా కదిరికి చెందిన కె.రాహుల్, రన్నరప్‌గా హిందూపురంకు చెందిన వై.పి.రోహిత్‌లు విజేతలుగా నిలిచారు. వీరికి శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ నగదు బహుమతితో పాటు, జ్ఞాపికలను అందజేశారు. ఈ టోర్నమెంట్ నిర్వాహణను పి.వి.రమణారెడ్డి, సామకోటి శివయ్య, కైలాష్‌కుమార్, ప్రకాష్ రెడ్డి, సూర్యగౌడ్, భాస్కర్ రెడ్డి, చంద్ర, హరి, ప్రతాప్ రెడ్డి, రవి, ప్రభాకర్ రెడ్డి, హనుమంతరెడ్డి, మోహన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్ళు దాటినా టిట్కో గృహాలకు మోక్షం లేదు

టిట్కో గృహాల వద్ద నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు దృశ్యం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

టిట్కో గృహాలు 60 శాతం పూర్తి అయి మూడేళ్ళు దాటినా నేటికి పూర్తి చేయలేదని జనసేన నాయకులు విమర్శించారు. ఆదివారం కర్ణాటక నాగేపల్లి సమీపంలో గత ప్రభుత్వం నిర్మించిన టిట్కో గృహ సముదాయాలను ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 60 శాంతి పూర్తి అయినప్పటికీ జగన్ ప్రభుత్వం మిగతా 40 శాతం పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నదన్నారు. ఇప్పటికైనా పూర్తి చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్, పట్టణ అధ్యక్షులు బొగ్గరం శ్రీనివాసులు, నాయకులు రాము, వంశి, పవన్, శంకర్ పాల్గొన్నారు.

కురువల ఐక్యతా సమావేశానికి పిలుపు

- పార్టీలకు అతీతంగా భారీ బహిరంగసభను జయప్రదం చేయాలి - సామకోటి ఆదినారాయణ

మాట్లాడుతున్న సామకోటి ఆదినారాయణ

గోరంట్ల, నవంబర్ 13 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి విడిపోయి శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడడంతో జిల్లాలోని 32 మండలాల్లోని కురువ సోదరులను పార్టీలకు అతీతంగా జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్న తలంపుతో జిల్లా నాయకులు సామకోటి ఆదినారాయణ, తలమార్ల కమ్మన్న, కేసాని ఆదినారాయణ, మంజునాథ్, శ్రీకాంత్, మహేష్ తదితరులు కురువ సోదరులు మండలాల కురువ సోదరులను సమీకరణలో భాగంగా జిల్లాలోని మండలాల వారిగా గోరంట్ల కురువ సోదరులను జిల్లాలో జరుగు కురువుల ఐక్యత సమావేశానికి పిలుపులో భాగంగా గోరంట్ల మండలానికి చెందిన డెంటల్ డాక్టర్ గిరి, శంకర, ఆంజనేయులు, మహేంద్ర, నారాయణస్వామి, మల్లికార్జున, దేవానంద, బాలకృష్ణ, అనీల్, రాము, తదితర కురువ సోదరులతో కలిసి బస్టాండ్ సర్కిల్ వద్ద వున్న సరస్వతి విద్యామందిరం ఆవరణలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో జిల్లా కురువ సోదరులు సామకోటి ఆదినారాయణ, కమ్మన్న సంయుక్తంగా మాట్లాడుతూ కురువల ఐక్యత సమావేశానికి పిలుపు కార్యక్రమంలో భాగంగా గోరండ్ల మండల కురువలను ఆహ్వానించడంలో భాగంగా సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని 32 మండలాల్లోని కురువ సోదరులను జిల్లా స్థాయిలో జరిగే కరువుల ఐక్యత సమావేశంభారీ ర్యాలీ, బహిరంగసభ ఈ నెల 27న ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి కురువులు భారీగా తరలిరావాలన్నారు. మొదట సత్యమ్మ దేవాలయం వద్ద నుండి సాయి ఆరామం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి సాయి ఆరామంలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కురువల ఐక్యతకు సంబంధించి విషయాలు, జిల్లా మరియు మండల కమిటీల ఏర్పాటు దిశగా విద్యావంతులైన మేధావులు, వక్తలు సమావేశంలో ప్రసంగించి బహిరంగసభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, వినోద్‌కుమార్, మహేష్, ఆదినారాయణ, మోహన, సోమశేఖర్, క్రిష్టప్ప, నవీన్, తదితర మండల కురువ సోదరులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో ఆదివారం 55 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను స్థానిక ఎస్సై శ్రీధర్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని పేర్కొన్నారు. గ్రంథాలయాలలో వివిధ దినపత్రికలు విజ్ఞాన పత్రికలు వార పత్రికలు మాస పత్రికలతో పాటు వివిధ రకాల నవలలు ఆధ్యాత్మిక పుస్తకాలు పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలు చిన్న పిల్లల పుస్తకాలు తదితరాలు అందుబాటులో ఉంటున్నాయన్నారు. విద్యావంతులు చిన్న పిల్లలు విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి వాటినిచదివి తద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా గ్రంథాలయాలలో ప్రతియేటా చిన్న పిల్లలకు వేసవి విజ్ఞాన శిభిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక లైబ్రేరియన్ జీవనతోపాటు రాటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి, రాజశేఖర్, నాగలింగారెడ్డి, రవిలతోపాటు పాఠకులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేశారు

ట్రాన్స్ ఫార్మర్‌ను మరమ్మత్తు చేస్తున్న దృశ్యం

అగళి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి చెరువులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నీటిలో మునిగిపోవడంతో గత రెండు నెలలుగా రామాపురం గ్రామస్తులు నీటి కోసం ఇబ్బంది పడ్డారు. అగళి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా కరెంటు కనెక్షన్ ఇప్పించి నీటిని రామాపురానికి సర్దుబాటు చేశారు. రెండు నెలలుగా ఈ సమస్య తీవ్రంగాఉండటంతో అగళి సర్పంచు లక్ష్మమ్మ హనుమంత రాయప్ప లైన్‌మెన్ ఉమాపతి, ఆపరేటర్ లక్ష్మీనాయక్, డ్రైవర్ మంజునాథ్, వాటర్ మెన్ కృష్ణ తదితరులు సాహసం చేసి చెరువులోకి ట్రాక్టర్ ద్వారా వెళ్లి కష్టపడి ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మత్తుచేసి ఆ గ్రామ నీటి సమస్యను సమిష్టి కృషితో తీర్

03ATP13_03ATP13.qxd 13-11-2022 PM 10:47 Page 1

అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందించాలి
- జగనన్న ఇళ్లు కాదు జనం కన్నీళ్లు - సంక్షేమ పథకాలతో దోపిడీ

ముదిగుబ్బ, నవంబర్ 13 ప్రభాతవార్త

అవినీతి అక్రమాలతో స్వైర విహారం చేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని అంతమొందించాలని జనసేన నాయకులు ధర్మ వరం ఇన్‌చార్జ్ చిలకం మధు సూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం జగనన్న ఇళ్లు పేదల కన్నీళ్లు కార్యక్రమంలో భాగంలో మండలంలోని జగనన్న కాలనీని పరిశీలించి విస్తుపోయారు. ముదిగుబ్బలో పది ఎకరాల్లో 610 మందికి పట్టాలు ఇచ్చారని వాటిలో గృహ నిర్మాణాలు చేపట్టామని చెప్పడం విడ్డూరంగా వుంద న్నారు. ఇచ్చిన స్థలాల్లో కనీసం ఒక్క పునాది వేయలే దన్నారు. ఇళ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం జగనన్న ఇళ్లు నిర్మిస్తామని ప్రగల్భాలు పలికిందని కానీ వీటిని చూసిన తరువాత ఇది జగనన్న ఇళ్లు కావని జనం కన్నీళ్లని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మంది లబ్దిదారులకు ఇంటి నివేశిత పట్టాలు ఇచ్చినా ఎక్కడా ఇళ్ల నిర్మాణం జరగలేదన్నారు. కనీసం పునాది వేయలేని దుస్థితి వైసిపి ప్రభుత్వందేనన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజల సొమ్మును దోపిడీ చేస్తూ ధనార్జనే ధ్యేయంగా నాయకులు అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు అయినా కనీసం ఒక్క శాతంకూడా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోవడం వైసిపి పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో జరుగు తున్న అవినీతి అక్రమాలను వెలికి తీసి జనసేన పార్టీ అధ్యక్షులకు పంపుతామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి లబ్దిదారులకు ఇళ్లు పూర్తి చేసి ఇవ్వాలని జనసేన పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కాలనీ పరిశీలనలో స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న కాలనీని పరిశీలిస్తున్న జనసేన నాయులు చిలకం మధుసూదన్‌రెడ్డి

55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లు విడుదల

పుట్లూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి జయరాములు తెలిపారు. ఇందులో భాగంగా గ్రం థాలయ వారోత్సవాల పోస్టర్లను సర్పంచు ఓబులేసు, గ్రామ పెద్దలు పెద్దనారాయణరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ 14న ప్రారంభ వేడుకలు, బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమ నాయకులను స్మరించుకోవడం, 17న రచయితల సందేశాలు, 18, విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు, 19న మహిళా సాధికారతపై అవగాహన, 20న డిజిటల్ గ్రంథాలయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముగింపు రోజు విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

తాడిపత్రి పోలీసు ఉన్నతాధికారిపై డిజిపికి ఫిర్యాదు చేసిన జె.సి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పోలీసు ఉన్నతాధికారిపై డిజిపికి ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొంతమంది పోలీసుల చర్యల కారణంగా పోలీసు వ్యవస్థకు చెడ్డ పేరు వస్తోందన్నారు. అలాంటి పోలీసు అధికారుల్లో తాడిపత్రి పోలీసు ఉన్నతాధికారి ఒకరన్నారు. ఆయనపై అనేక ఆరోపణలు, ఫిర్యాదులు, ప్రైవేటు కేసులు ఇప్పటికే నమోదయ్యా యన్నారు. ఒక పోలీసు అధికారి బాధితులను బలిపశువులను చేస్తూ టిడిపి నాయకులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. పోలీసు ఉన్నతా ధికారి కార్యాలయంలో కంటే స్థానిక ఎమ్మెల్యే వద్దే ఎక్కువ సమయం వుంటారన్నారు. ఎమ్మెల్యేను ప్రసన్నం చేసుకోవడానికి టిడిపి నాయకులపై, సానుభూతిపరులై తప్పుడు కేసులు బనాయిస్తూ వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తు న్నాడన్నారు. గతంలో నాగార్జున, సింహాద్రి, రాజు అనే యువకులను కస్టోడియల్ హింసకు పాల్పడినందుకు ఈ పోలీసు అధికారిపై కోర్టులో ప్రైవేటు ఫిర్యాదులు వున్నాయన్నారు. ఆ ముగ్గురు బెయిల్‌పై సంతకం చేశాడని టిడిపి నేత చవ్వా గోపాల్‌రెడ్డిపై సైతం పోలీసు అధికారి కస్టోడియల్ హింసకు పాల్పడ్డాడన్నారు. ముగ్గురు యువకులు ఉన్నతాధికారిపై చేసిన ప్రైవేటు ఫిర్యాదులను వెనక్కు తీసుకోవాలని గోపాల్‌రెడ్డిని చిత్రహింసలకు గురిచేశాడన్నారు. దీనిపై గోపాల్‌రెడ్డి సైతం ఆ పోలీసు అధికారిపై కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు చేశారన్నారు. అంతేకాకుండా వైసిపి ఎమ్మెల్యే కుమారుడు టిడిపి దళిత నాయకుడైన మల్లికార్జున, మల్లికార్జునరెడ్డిపై దాడి చేశాడ న్నారు. ఈ కేసులో దాడికి పాల్పడిన ఎమ్మెల్యే కుమారుని పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చకుండా మల్లికార్జున ఫిర్యాదును మాత్రమే దాఖలు చేశాడన్నారు. దాడికి గురైన మరో టిడిపి నాయకుడు మల్లికార్జునరెడ్డి ఫిర్యాదును కూడా పరిగణలోకి తీసుకోలేదన్నారు. తనను పదేపదే వేధిస్తున్నాడని పోలీసు అధికారిని అడిగినా స్పందించలేదని మల్లికార్జునండ్డి రెండు ప్రైవేటు ఫిర్యాదులు చేశారన్నారు. కులం పేరుతో దుర్భాషలాడి తనను కొట్టాడని దళిత టిడిపి నాయకుడు మల్లికార్జున కూడా పోలీసు ఉన్నతా ధికారి అయినటువంటి పోలీసు అధికారికి అర్జీ ఇచ్చిన కోర్టులో ప్రైవేటు ఫిర్యాదు పోలీసు అధికారిపై ఇప్పటి వరకు 9 ప్రైవేటు ఫిర్యాదులు కోర్టులో వున్నాయన్నారు. తాజా గా తండ్రి కొడుకులైన రఘు రామాం జులరెడ్డి, మహేం దర్‌రెడ్డిపై కస్టోడి యల్ హింసకు పాల్పడ్డాడన్నారు. మఫ్టీలో వున్న కొందరు పోలీసులు రామాజులరెడ్డిని అతని కుమారుడు మహేందర్‌రెడ్డికి కళ్లకు గంతలు కట్టి వాహనంలో ఎక్కించుకుని తీసుకెళ్లారన్నారు. పోలీసు ఉన్నతాధికారి అతని సిబ్బంది వారిని అనంతపురం తీసు కెళ్లి అత్యంత క్రూరంగా థర్డ్ డిగ్రీ కస్టడీయల్ టార్చర్ కు గురిచేశారన్నారు. ఫిబ్రవరి నెలలో కనిపించకుండా పోయిన రామాంజులరెడ్డి అన్న మల్లికార్జునరెడ్డి కోరిక మేరకు రామచంద్రారెడ్డిని హత్య చేసినట్లు అంగీకరిం చాలని పోలీసు ఉన్నతాధికారి వారిని చిత్రహింసలకు గురిచేశారన్నారు. దీంతో పోలీసు ఉన్నతాధికారిపై కోర్టులో ప్రైవేటు ఫిర్యాదులు చేయబడ్డాయన్నారు. వాస్తవం ఏమిటంటే రామచంద్రారెడ్డి ఫిబ్రవరి 2022లో అదృశ్యమయ్యారని, ఆయన కుమారుడు మల్లికార్జునరెడ్డి మిస్సిం గ్ కేసు పెట్టారన్నారు. ప్రజలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తూ క్రూరమైన చిత్రహింసలకు పాల్పడుతున్న పోలీసు ఉన్నతాధికారి చేష్టలపై దృష్టి పెట్టాలన్నారు. ఇలాంటి కళంకిత అధికారులను కొనసాగిస్తే ఏపిలో పోలీసుల ప్రతిష్ట మరింత దెబ్బతింటుందని ఆయన తెలియచేశారు.

మాట్లాడుతున్న జె.సి

జగనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లు

నల్లమాడ నవంబర్ 12 ప్రభాతవార్త,

నవరత్నాల ద్వార అందించిన జగనన్న ఇళ్లు ప్రకటనలకు తప్ప ఆచరణలో లేదని మండల కన్వీనర్ మహేష్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ చేపడుతున్న జగనన్న ఇళ్లు పేదలం దరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా శనివారం జనసేన ఆధ్వర్యంలో నల్లమాడలో జగనన్న ఇళ్ల స్థలాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ 300మందికి పట్టాలు పంపిణీ చేశామని స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పదేపదే చెబుతున్నారని, వైకాపా అధికారంలోకి వచ్చి 42 నెలలు కావస్తున్నా ఒక ఇళ్లుకు కూడ భూమి పూజ చేయలేదన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన నవరత్నాలలో 20శాతం కూడ అమలు చేయలేదని, రానున్న సార్వత్రిక ఎన్నికలు 18నేలల కాలవ్యవధిలో 20లక్షల ఇళ్లు ప్రభుత్వం నిర్మించనున్నట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నాదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మహష్, దివాకర్, వంశీ, మధు, పవన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

నల్లమాడ నవంబర్ 13 ప్రభాతవార్త,

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 14నుంచి 20వరకు జరుగుతున్న 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో విద్యావంతులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని లైబ్రేరియన్ శకుంతలబాయి ఆదివారం ప్రకటనలో కోరారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు, గ్రంథాలయాల ప్రాముఖ్యత, వాటి ఆవస్యకతను గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజల సహకారంతో పాటు సంపూర్ణ అక్షరాస్యత ఆవస్యకతను ప్రజలకు తెలియజేయడం, తదితర కార్యక్రమాలను వారోత్సవాలల్లో చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- వాహన డ్రైవర్లకు సిఐ నిరంజన్‌రెడ్డి సూచన

నల్లమాడ నవంబర్ 14 ప్రభాతవార్త,

ద్విచక్రవాహనం, ఆటో, జీపు డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని సిఐ నిరంజన్‌రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో ద్విచక్రవాహనం, ఆటో, జీపు డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలన్నారు. ద్విచక్రవాహన దారులు శిరస్త్రానం, ఆటో డ్రైవర్లు లైసెన్స్‌తో పాటు యూనిఫాం తప్పనిసరిగా కలిగివుండాలన్నారు. డ్రైవర్‌కు పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టరాదని, అలా చేస్తే డ్రైవర్లపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కేసు నమోదైతే డ్రైవర్‌కు జరిమానాతో పాటు 3 నెలల శిక్ష కూడా ఉంటుందని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు కలిగివుండాల న్నారు. లేనిపక్షంలో కేసు నమోదు చేసి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిఫారుస్సు చేస్తామన్నారు. నాలుగు చక్రాల వాహన చోదకులు తప్పనిసరిగా సీట్‌బెల్టు ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్రవాహనదారులకు శిరస్త్రానం, నాలుగు చక్రాల వాహన చోదకులు సీట్‌బెల్టు ధరించడం వల్ల ప్రమాద సమయాల్లో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడొచ్చని సూచించారు.

రబీలో వేరుశెనగ కావాల్సిన రైతులు రైతు భరోసాలో దరఖాస్తు చేసుకోండి
- మండల వ్యవసాయశాఖాదికారి షాదాబ్

తలుపుల, నవంబర్13, ప్రభాతవార్తః

రబీలో వేరుశెనగ కావాల్సిన రైతులు రైతు భరోసాలో దరఖాస్తు చేసు కోవాలని మండల వ్యవసాయశాఖాదికారి షాదాబ్ ఒక ప్రకటనలో తెలి పారు. రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆదార్‌కార్డు, కరెంట్ బిల్లు, సెల్‌ఫోన్‌ను తమ వెంట తీసుకొని రావాలని తెలిపారు. నలభై శాతం సబ్సిడీతో అర్ధ ఎకరాలోపు ఉన్న రైతుకు ఒక బస్తా, ఎకరాలోపు ఉన్న రైతుకు రెండు బస్తాలు, ఎకరా పైన ఉన్న రైతుకు మూడు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 30 కేజీలకు రూ.1545 రుపా యలు, 60కేజీలకు రూ.3090 రుపాయలు, 90కేజీలకు రూ.4635 రుపాయలు చెల్లించాలని తెలిపారు.

షాదాబ్

గ్రంథాలయ వారోత్సవాలు

తనకల్లు, నవంబర్ 13, ప్రభాతవార్త:

ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి ఎస్. మస్తాన్‌వలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 14వ తేదిన బాలల దినోత్సవంను 15వ తేదిన పుస్తక ప్రదర్శన, 16వ తేదిన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య మొదలైన వారిని స్మరించుట, 17వ తేదిన కవి సమ్మేళనాలు, సెమినార్‌లు, రచయితల సందేశములు, 18వ తేదిన పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసంచన, వక్తృత్వ, క్విజ్ మరియు క్రీడల పోటీలు 19వ తేదిన మహిళ దినోత్సవ సందర్భంగా దిశ చట్టం మహిళ సాధికారితపై చర్చ, 20వ తేదిన డిజిట్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన మరియు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం, జాతీయ గ్రంథాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం పాఠశాల బహుమతులు అందించబడును. విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, మండల ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని గ్రంథాలయ అధికారి మస్తాన్ వలి తెలిపారు.

మస్తాన్‌వలీ

క్షయవ్యాధి నివారణపై అవగాహనా సదస్సు

కదిరి టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త : కదిరి పట్టణంలోని తాయిగ్రాండ్ హాల్ నందు క్షయవ్యాధిపై జాతీయ స్థాయి అవగాహన సదస్సును ఆదివారం డాక్టర్లు నిర్వహించారు. జాయింట్ డైరక్టర్ అనీల్‌కుమార్, సత్యసాయి జిల్లా డిఎంహెచ్ఓ క్రిష్టారెడ్డిలు క్షయవ్యాధి వ్యాప్తి కొత్తమందుల వాడకం తదితర అంశాలపై డాక్టర్లుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు మదన్‌కుమార్, విద్యాసాగర్, జానకిరామ్, నాగేంద్రకుమార్‌రెడ్డి, రమణయ్య, శంకరయ్య, మధుసూదన్, డాక్టర్ హుసేన్, డాక్టర్ ఐనొద్దీన్‌లు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం - యజమానికి నోటీసులు

అనంతపురం క్రైం, నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం బైపాస్‌లో రాప్తాడు మండలం, ప్రసన్నాయనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని హైదరాబాద్ చెప్ప పక్కన ఉన్న అతిథి ఇన్‌లో ఈ వెంట్ పర్మిట్ తీసుకుని సదరు పర్మిట్‌ను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా మద్యం వాయపారం సాగిస్తున్నారన్న రాబడిన సమాచారంతో శనివారం రాత్రి అనంతపురం ఎక్సైజ్ సూపరిటెండెంట్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. దాడులు నిర్వహించిన సమయంలో అతిథి ఇన్‌లో అక్రమంగా మద్యం సేవిస్తూ, సరఫరా చేస్తూ ఉన్న సదరు హోటల్ యజమాని వెంకట చౌదరి, ఈవెంట్ మేనేజర్ ఎస్.నితిన్ శ్రీకాంత్‌ను ప్రశ్నించి ఎక్సైజ్ చట్టానికి విరుద్ధంగా మద్యం కిగి ఉండుట, సేవించుట నేరమని తెలిపి 41(ఎ) సిఆర్‌పిసి నోటీసు జారీ చేశారు.

55వ జాతీయ గ్రంథాలయ వార్సోవాలు

ఆత్మకూరు నవంబర్ 14 ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14వ తేది నుంచి 20 వ తేది వరకు నిర్వహిస్తామని గ్రంథాలయాధికారి జి,నల్లమ్మ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15వ తేది పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠన ప్రాముఖ్యత, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ్యులు రంగనాథన్, పొతూరి నాగాభూణం, పలువురిని స్మరించుట, 17న కవి సమ్మేళనాలు, సేమినార్లు, రచయితల సందేశాలు 18న పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచనలు, వక్తృత్వ క్విజ్, క్రీడా పోటీలు, 19న దిశా చట్టం, మహిళా సాధికారతపై చర్చ 20వ తేదిన డిజటల్ గ్రంథాలయాలపై విధ్యార్థులకు అవగాహన, గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఏర్పాటు

బుక్కరాయసముద్రం నవంబర్ 13 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ నాయకత్వంలో విశాఖ పట్నం లో జరిగిన జాతీయ సమావేశంలో తీసు కున్న నిర్ణయాలకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ సాదనకోసం ఒంగోలులో నిర్ణయాలను అమలు చేస్తూ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరా జుమాదిగ, రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, జిల్లా అధ్యక్షులు సామ్రాట్ మధు, జాల్లా కో కన్వీనర్ బి.కదిరెప్పమాదిగ ఆధ్వర్యంలో ఆది వారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి గ్రామం నందు ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగ కదిరెప్పమాదిగ మాట్లడుతు ఎస్సీ వర్గీకరణకోసం గత 28 సంవత్సరాలుగా మందకృష్ణ నిరంతరం పోరాటలు కొనసాగిస్తున్నరు. ఎస్సీ వర్గీకరణకోసం గ్రామస్థాయినుండి పోరాటాలు కొనసాగించాలన్నారు. గ్రామకమిటి సభ్యలు అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు రామక్రిష్ణ, కోశాదికారి సాయికుమార్, మారెప్ప, కొండన్న, రాము, బాలు, రామాంజినేయులు, ఆది, హరిక్రిష్ణ, రాజు, కుళ్ళాయప్ప, నాగేష్, మనోహర్, శివయ్య, అనిల్ కుమార్, అజయ్, దేవా తదితిరులను ఎన్నకోవడం జరిగిందన్నారు.

ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటి సభ్యలు

పంపనూరులో కోటి దీపోత్సవం

ఆత్మకూరు నవంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని పంప నూరులో వెలసిన సర్పరూప శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి ఆలయ ంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కోటి దీపోత్సవం కన్నుల పండు గగా ఘనంగా నిర్వహిం చారు. స్వామి వారికి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతం తులసీ దామోదర కళ్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం వేలాది మంది భక్తులు కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు.

నీళ్లు ఇప్పించినందుకు విశ్వేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

హంద్రీనీవా కాలువలకు తిరిగి నీళ్లు ఇప్పించినందుకు రాయలసీమ విమో చన సమితి అధ్యక్షుడు వై.రాజశేఖర్‌రెడ్డి తదితరలు అనంతపురంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డిని కలిసికృతజ్ఞతలు తెలియజేశారు. అలానే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. త్వరలో జిల్లాలోని అన్ని చెరువులకు నీళ్లు ఇచ్చేలా ప్రణాళికను ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి ఇచ్చాను. త్వరలో అన్ని చెరువులు నిండి భూ గర్భ జలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతాయని అన్నారు. హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి కెనాల్‌లలో నీళ్ల గురించి త్వరలో కర్ణాటక మంత్రులను తుంగభద్ర ప్రాజెక్టు అధికారులనుమరోసారి సప్రందించి తమ వాటా నీళ్లు వచ్చేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భార్గవ్, జ్ఞానేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న వై.రాజశేఖర్‌రెడ్డి

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ముదిగుబ్బ, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ అధికారి బొజ్జేనాయక్ ఆధ్వర్యంలో ముదిగుబ్బ ఎస్ఐ హేమంత్‌కుమార్ 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్లు విడుదల చేశారు. సోమవారం నుండి నవంబర్ 20వతేదీ వరకు జరిగే 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని బొజ్జేనాయక్ కోరారు.

పోస్టర్ విడుదల చేస్తున్న ఎస్ఐ హేమంత్‌కుమార్

కానిస్టేబుల్ నారాయణస్వామి హఠాన్మరణం
- కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపిపి

రాప్తాడు, నవంబర్ 12 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నారాయణస్వామి ఉన్నట్టు ఉండి హఠాత్తుగా అనారోగ్యానికి గురై అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చిక్సిత పొందుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మీ సత్యనారాయణరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతి చెందిన కానిస్టే బుల్ నారాయణస్వామి చూసి. కుటుంబ సభ్యలును పరామర్శించి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

పరామర్శిస్తున్న ఎంపిపి

బిజెపి ఆధ్వర్యంలో బస్తీ సంపర్గ్ కార్యక్రమం

కదిరి టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త : బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం బస్తీ సంపర్గ్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లాలో సంపర్గ్ రథాన్ని ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

వైద్యసేవలకు ఘన సన్మానం

డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

యాడికి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యురాలిగా ప్రజలకు సేవలందిస్తూ ఉన్నత చదువుల కొరకు వెళుతున్న వైద్యురాలు సుహాసినిని ఆదివారం గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పూల మాల లు, శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. రాయల చెరువు పిహెచ్‌సి కింద దాదాపు 18 గ్రామాల వారు వైద్యసేవలు వినియోగించు కుంటు న్నారు. చాలా కాలం నుండి వైద్య రాలు సుహాసిని ప్రజలకు సుపరిచి తురాలు కావడంతో ఏ జబ్బు చేసినా కూడా తన హస్తవాసితో నయం చేయడమే కాకుండా గుర్తింపు తెచ్చు కోవడం విశేషం. తనకు ప్రజలు, సిబ్బంది, ఉన్నతాధికారులు సహకరి ంచడం వల్లనే వైద్యసేవలు నిర్వహిం చినట్లు ఇదంతా వారి చలవే అని వైద్యురాలు సుహాసిని అన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి అప్ప య్య, సిబ్బంది షబ్బీర్, నాగేంద్ర, ఆశాబీ, రత్నమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

యాడికి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని రెడ్డివారి గుడిసెలు, రామన్నగుడిసెలు, చంద్రాయణపల్లి, కత్తిమానుపల్లి గ్రామాల్లో సోమవారం గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైకాపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలా రమేష్ బాబు, బ్రహ్మానందరెడ్డిలు తెలిపారు.

టిడిపి నాయకున్ని పరామర్శించిన జె.సి

టిడిపి నాయకున్ని పరామర్శిస్తున్న జె.సి

యల్లనూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని టిడిపి నాయకుడు దాసరి నారాయణ స్వామిని ఆదివారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఇటీవల దాసరి నారాయణస్వామి రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జె.సి వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్య క్రమంలో దొడ్లో సుబ్బరాయుడు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

తలుపుల గంగాధర్, జిల్లా అధ్యక్షుడు వజ్ర భాస్కర్‌రెడ్డి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. పట్నం, కాళసముద్రం, కౌళేపల్లి, అల్లుగుండు, బొమ్మిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీల్లో సమావేశాలలో తలుపుల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కాలనీల్లో రోడ్లు, డ్రైనేజి కాలువలు, విద్యుత్ దీపాలు వంటి మౌళిక వసతులను కల్పించడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు రామక్రిష్ణ, బిజెపి నాయకులు సుదర్శన్, డిఎల్ ఆంజనేయలు, మైనుద్దీన్, దివాకర్‌రెడ్డి, నందిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి పోలీసు ఉన్నతాధికారిపై డిజిపికి ఫిర్యాదు చేసిన జె.సి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పోలీసు ఉన్నతాధికారిపై డిజిపికి ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొంతమంది పోలీసుల చర్యల కారణంగా పోలీసు వ్యవస్థకు చెడ్డ పేరు వస్తోందన్నారు. అలాంటి పోల

04ATP13_04ATP13.qxd 13-11-2022 PM 10:43 Page 1

ప్రమాదపుటంచున విద్యుత్ తీగలు

- పట్టించుకోని అధికారులు...? - ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా...!!

ఆత్మకూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

ప్రస్తుతమున్న తరుణంలో ఎప్పుడు ఎటువంటి ప్రమాదం ముంచుకొ స్తుం దోనని భయాందోళనలతో కాలం వెల్లదీస్తున్న ప్రజానీకానికి కిందికి వేలా డుతున్న విధ్యుత్ తీగల రూపంలో మృత్యువు పిలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని పి.యాలేరు ఎస్సీ కాలనీలో విధ్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయి. సంబంధిత అధికారులకు విన్నవించిన పట్టించుకోవటం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇదేక్రమంలో పలుగ్రామాల్లో ఏర్పాటు చేసిన విధ్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ప్రమాదం పొంచివుండగా ఆయాగ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎక్కడైనా విధ్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు ఫోల్ టూ ఫోల్ విధుత్ తీగలను లాగిన ప్పుడు ప్రమాదాలు జరుగ కుండా ఎత్తైన ప్రదేశాల్లో ఉంచుతుంటారు. పి,యాలేరు ఎస్సీ కాలనీలో మనిషి ఎత్తులో విధ్యుత్ తీగలు వేలాడుతుండటం కారణంగా ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. కొన్నేళ్ళ కిందట ఫోల్ టూ ఫోల్ లాగిన విధ్యుత్ వైర్లు కాలం చెల్లటం కారణంగా పలుమార్లు తెగిపోతున్నప్పటికీ సంబధింత అధికారులు వాటినే జాయింట్ వేసి కాలాన్ని వెళ్ళదీస్తున్నారని గతంలో విధ్యుత్ ప్రమాదం సంబవించి ఓ మహిళ మృతి చెందటం, హైఓల్టేజ్ వచ్చి టివీలు కాలిపోగా నివారణ చర్యలు శూన్యం అన్నారు. ఏదోఒక ప్రమాదం జరుగుతే తప్ప అధికారులు చొరవచూపటం లేదు. ప్రమాదాలు జరిగిన తరువాత మాకు ముందే సమాచారం అందిం చివుంటే తగుజాగ్రత్తలు చేఎ ట్టేవాళ్ళం అంటూ.. మొసలికన్నీరు కారుస్తారే కానీ ప్రమా దాలు జరుగ కుం డ ముందస్తు చర్యలు తీసుకోకపో వటంలో ఆంతర్యమేమిటో అంతుప ట్టని విధంగా తయారైందన్నారు. ఇప్పటికై పలుగ్రామాల్లో ట్రాన్స్ ఫార్మర్లకు కంచె ను ఏర్పాటుచేసి. పి.యాలేరు ఎస్సీ కాలనీలో మనిషి ఎత్తులో వేలాడు తున్న విధ్యుత్ వైర్లను, ఫోల్ టూ ఫోల్ కాలం చెల్లిన విధ్యుత్ వైర్లను తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాని లేనిపక్షంలో ఆందో ళన కార్యక్రమాలు చేపడు తామని కాలనీ వాసులు హెచ్చరిం చారు.ఎస్సీ కాల నీలో తరచూ విద్యు త్ అంత రాయం ఏర్పడుతుం దని,వి ద్యుత్ తీగలు, ఫ్యూజ్ బాక్సు లు చేతికందే ఎత్తులో ఉన్నాయి.గాలి వీసినా,వర్షం కురిసినా తీగలు తెగి, తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతుందని కాలనీ వాసులు ఆవేదళ వ్యక్తం చేస్తున్నారు .గ్రామంలో కొత్త ఎస్సీ కాలనీ ఏర్పాడి సుమారు దాదాపు 35 సంవత్సరాలు అవుతుంద ని,అప్పడు నుండి ఇప్పటి వరకు విద్యుత్తు తీ గలు మార్చ పోవడంతో గాలి వానలుకు తెగి ప్రమాదాలుకు కారణమవు తున్నాయన్నారు.ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రమాదాలకు కారణం అగు తీగలును మార్చాలని గ్రామసు ్థలు కోరుతున్నారు.

ఈ విషయంపై జెన్కో ఏఈను వివరణ కోరగా మండలంలోని అన్ని గ్రామంలో విద్యుత్ సమస్యలను తమ సిబ్బంది గుర్తించడం జరిగిందని రెం డు రోజుల్లో సమస్యను సరిచేస్తామన్నారు.

పి.యాలేరు ఎస్సీ కాలనీలో కిందికి వేలాడుతున్న విధ్యుత్ వైర్లు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

- ఏపి రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు లింగమయ్య

శింగనమల, నవంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి విద్యా, ఉపాధి అవకాశాలను రిజర్వేషన్లు వర్తింప జేయాలని ఎపి రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి.లింగమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మం డల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షలకుపైగా రజకులు ఉన్నారని, వీరికి ఉద్యోగ, ఉపాధి, విద్య రంగాల్లో అవకాశాలు లేక వెనుక బడ్డారని పేర్కొ న్నా రు. కుల వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, తరతరాలుగా రజ కుల ను దూరంగా ఉంచారని మండి పడ్డారు. రజకులలో అత్యధిక శాతం నిరు పేదలుగా ఉన్నారని, దేశంలో 18 రాష్ట్రాల్లో వీరిని ఎస్సీ జాబితాలో చేర్చా రని, ఫలితంగా వారు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు పొంది మెరుగైన జీవనం సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూడా రాజకీయ నా య కులు ఓటు బ్యాంకుగా చూస్తున్నారని వీరి అభివృద్ధికి ఏ ప్రభుత్వం కృషి చేయడం లేదన్నారు. తక్షణమే రాష్ట్రంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చి వారి న్యాయమైన డిమాండ్లను తీర్చాలన్నారు. డిమాండ్ల సాధ నకై ఈ నెల 21న నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వ హి స్తున్నామని, కావున జిల్లా లోని అన్ని నియోజకవర్గా కేం ద్రాల్లో ఉన్న రజకులందరూ బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చే యాలని కోరారు.

ఈ కార్యక్ర మంలో రజక వృత్తి దారుల స మాఖ్య జిల్లా కార్యదర్శి హరి కృ ష్ణ, జిల్లా ఉపాధ్య క్షులు సి.నాగప్ప, మండల అధ్యక్షులు సి.నాగరంగయ్య, చితంబరప్ప, నాగేశం, జయరాముడు, శీనా, నారాయణస్వామి, హనుమం తు, వీరాంజి, వీరాంజినేయులు, వరద రాజులు, బాలు, గంపన్న, వెంకటే షులు, నారాయణప్ప, వెంకటరాముడు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపి రజక వృత్తి దారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు లింగమయ్య

తన గురించి కీలకమైన నిజాన్ని తెలుసుకున్న నయని

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

జీ తెలుగులో ప్రసారమయ్యే సీరియల్స్‌లో అందరికి ఇష్టమైనది, అత్యధిక రేటింగ్ వచ్చే సీరియల్ త్రినయని. అద్భుతమైన స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకుల్ని కట్టిపడేసి త్రినయని సీరియల రాబోయే ఎపిసోడ్స్‌లో మరింత యాక్షన్-ప్యాక్డ్ కంటెంట్‌తో ఆడియన్స్‌ని ఆకట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. నవంబర్ 14 నుంచి ప్రసారమయ్యే ఎపిసోడ్స్‌లో ట్విస్టులు, కథని మలుపు తిప్పే కీలక సన్నివేశాలు ఆడియన్స్‌ను సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంది. నాగమణి నయని సంపాదిస్తుందా..? ఆమె తెలుసుకునే ఆ షాకింగ్ నిజం ఏమిటి..? ప్రేక్షకులు థ్రిల్ ఫీలయ్యే అద్భుతమైన కంటెంట్‌తో సిద్ధమైన త్రినయని రాబోయే ఎపిసోడ్స్‌ని అసలు మిస్ కావొద్దు.త్రినయని సీరియల్స్.. సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8:30 నుంచి 9 గంటల వరకు మీ జీ తెలుగులో ప్రసారం అవుతుంది.

ప్రత్యేక విద్యుత్ అదాలత్

- మండల ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్

.శింగనమల,

నవంబర్ 13 ప్రభాతవార్త

.శింగనమల నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె సబ్ స్టేషన్ లో ఈ నెల 10వ తేదిన ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ట్రాన్స్ కో ఏఈ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఆయ న పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 15వ తేది మంగళవారం ఉదయం 11:30 గంటల నుంచి 1:30 నుంచి ప్రత్యేక విద్యుత్ అదాలత్ ఉంటుందని, కావున మండల వ్యాప్తంగాప్రజలు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాం కతిక సభ్యులు రామ్మో హనరావు, స్వాతంత్ర్య సభ్యులు అంజని కుమార్, ఈశ్వరమ్మ హాజరు అవుతారని పేర్కొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్

రోడ్డు సదుపాయం లేని జగనన్న కాలనీ

.శింగనమల,

నవంబర్ 13 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం పంచాయితీ పరి ధిలో చిన్న జలాల పురం గ్రామ ంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీకి రోడ్డు సదు పాయం కూడా లేదని జనసేన జిల్లా కార్యదర్శి బొమ్మన పురుషోత్త ంరెడ్డి, మండల కన్వీనర్ తోట ఓబులేసు పేర్కొన్నారు. ఆదివా రం వారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో భాగంగా జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదేశాల మేరకు జగనన్న కాలనీని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చిన్న జలాలపురం జగనన్న కాలనీకి సరైన సదుపాయాలు లేవని, ఇంత వర కు గృహాలు మంజూరు చేయలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు మధు, కుళ్లాయప్ప, రామ్మోహన్, నరేష్, కుమార్, కార్తిక్, జనిత్ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ప్రదర్శిస్తున్న జనసేన పార్టీ నేతలు

తెదేపా చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం

తెలిపిన ఆత్మకూరు నాయకులు

ఆత్మకూరు నవంబర్ 13 ప్రభాతవార్త

జిల్లాల్లో అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని తెలుకొని రైతుల ను పరామర్శి ంచేందుకు తెలుగుదేశం నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు నియోజవర్గం లో పాదయాత్ర శ్రీకారం చుట్టారు. అందులో భాగం గా ఆదివారం రామగిరి మండలం గరిమేకలపల్లి నుంచి ప్రారంభమైయే పాద యాత్రకు ఆత్మకూరు మండల తెదేపా నాయ కులు భారీగా వెళ్లి సంఘీ భావం తెలియ పరిచారు.ఈ సందర్భంగా పలువురు నాయ కులు మాట్లా డుతూ అకాల వర్షాలకు రైతులు సాగుచేసిన పలు రకాల పంటలు వర్షాలకు తీవ్రంగా నష్టపోయాలరని,దీంతో వందల కోట్లు పంట నష్టం వాటిల్లిందన్నారు.ఇంత నష్ట జరిగిన వైఎస్ఆర్ మంత్రులు, ఎంఎల్ఎలు ఎక్కడున్నారని ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలిస్తే,ఈ వైఎస్ఆర్ ప్రభుత్వం రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శిం చారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అక్కులప్ప, రాందాసు,ఆద్దెప్ప, పూల ఓబుళపతి,కందుల ఓబుళ పతి పెద్దలక్ష్మమ్మ,పి.కొత్తపల్లి వెంకటేసు, కన్వీనర్ శ్రీనివాసులు,శశాంక్ చౌదరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ప్రదర్శిస్తున్న జనసేన పార్టీ నేతలు

చంద్రబాబు డైరెక్షన్‌లో నటిస్తున్న పవన్

-గృహ నిర్మాణాలు అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారు

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక దత్తఎ త్రుడు పవన్ కళ్యాణ్ చంద్రబాబు దర్శకత్వంలో పని చేస్తూ ప్రభుత్వ ంపై బురదజల్లుతు న్నారని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకు ంట శ్రీధర్ రెడ్డి ఘాటుగా విమర్శి ంచారు. ఆదివారం పుట్టపర్తి వైకాపా కార్యాలయంలో ఆయ న విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలకు జగన న్న కాలనీలో 75 వేల ఎకరాల్లో నిర్మిస్తుంటే జనసేన పార్టీ వారు అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. నియోజకవర్గంలో 34 వేల ఇళ్ళు నిర్మించి తీరుతా మన్నారు. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. పవన్ చెప్పుతో కొడతామంటూ సభ్యత లేకుండా మాట్లాడుతున్నాడని, మీ హవ భావాలు సినిమాల్లో సరిపోతాయే తప్ప రాజకీయాల్లో ఉపయోగఎ డవన్నారు. జనసేన నయాకులు కాలనీల్లో పర్యటించి ఇల్లు పూర్తి కాలేదని గగ్గోలు పెడుతున్నారని, తమ ప్రభుత్వం బాబు హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయడమే కాక, ప్రస్తుత ఇళ్ళకు ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. గృహ నిర్మాణంలో కానీ, అభివృద్ధిలో కానీ ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన పవన్‌కు, బాబుకు బుద్ధి రాలేదన్నారు. అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన జగన్, 2024లో తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖయమన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు,కుట్రలు చేసినా వైసిపి విజయాన్ని ఆపలేరన్నారు. కనీసం తన అన్న చిరంజీవి నిచూసైన పవన్‌కళ్యాణ్ నేర్చుకోవాలన్నారు. చంద్రబాబు నమ్మితి...? ఆయ న డైరెక్షన్‌లో నడిస్తే తిరిగి అధోగతి పాలవుతారని పవన్‌కళ్యాణ్‌కి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హితవు పలికారు. వైసిపి ప్రజా ప్రతినిధులు, నాయకులును అన్‌పార్లమెంటరీ భాషలో తిట్టడం, కార్లు ఎక్కి రెండున్నర గంటల సినిమా షోల రాజకీయం చేయడం పవన్ కళ్యాణ్ మానుకో వాలన్నారు. 2024లో కడూఆ చంద్రబాబు పవన్ కళ్యాణ్ షో జగన్ ముం దు ఫ్లాప్ కావడం ఖాయమన్నారు. ఒక్కోక్కరు వచ్చినా సరే...? కట్టకట్టుకొని వచ్చినా సరే...? సింహం సింగిల్‌గా వస్తుందని, అదే జగన్ అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఒక్కానించారు.

మాజీ సర్పంచ్ తండ్రి మృతి - నివాళుర్పించిన ఎంపిపి

రాప్తాడు,

నవంబర్ 12 ప్రభాతవార్త)

రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రా మానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ గద్దె నారాయణరెడ్డి తండ్రి అనా రోగ్యంతో మృతి చెందారు. విష యం తెలుసుకున్న రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మీసత్యనారాయణరెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతి చెందిన గద్దె నారాయణరెడ్డి తండ్రి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళుర్పించి అధైర్య పడకండి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

నివాళుర్పిస్తున్న ఎంపిపి

అక్రమ మద్యం స్వాధీనం - యజమానికి నోటీసులు

అనంతపురం క్రైం, నవంబర్ 13 ప్రభాతవార్త

అనంతపురం బైపాస్‌లో రాప్తా డు మండలం, ప్రసన్నాయ నపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని హై దరాబాద్ చెప్పు పక్కన ఉన్న అతిథి ఇన్‌లో ఈ వెంట్ పర్మిట్ తీసుకుని సదరు పర్మిట్‌ను దుర్వినియోగం చేస్తూ అక్రమంగా మద్యం వాయ పారం సాగిస్తున్నారన్న రాబడిన సమాచా రంతో శనివారం రాత్రి అనంతపురం ఎక్సైజ్ సూపరిటెండెంట్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించారు. దాడులు నిర్వహించి న సమయ ంలో అతిథి ఇన్‌లో అక్రమంగా మద్యం సేవిస్తూ, సరఫరా చేస్తూ ఉన్న సద ్రు హోటల్ యజ మాని వెంకట చౌదరి, ఈవెంట్ మేనేజర్ ఎస్. నితిన్ శ్రీకాంత్‌ను ప్రశ్నించి ఎక్సైజ్ చట్టానికి విరుద్ధంగా మద్యం కిగి ఉండుట, సేవించుట నేరమని తెలిపి 41(ఎ) సిఆర్‌పిసి నోటీసు జారీ చేశారు. తదు పరి 32 బాటిళ్ల మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అనంత పురం పట్టణంలో ఎటువంటి పబ్బులకు అనుమతి లేదని యూట్యూబ్ ద్వారా లేదా మరే ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా చేయు చట్ట వ్యతిరేకమైన ప్రచా రాలను ప్రజలు నమ్మవద్దని వారు తెలియజేశారు. ఇటువంటి అక్ర మాలకు ఎవ్వరూ పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని తెలియజేశారు.

స్వాధీనం చేసుకున్న మద్యం

పవన్‌కళ్యాణ్ ప్యాకేజీల కోసమే పనిచేస్తున్నాడు

- జనసేన ఉనికి కోసమే జగనన్న కాలనీలపై ఆరోపణలు - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

పవన్‌కళ్యాణ్ ప్యాకేజీల కోసమే పనిచేస్తున్నాడని ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి అన్నారు. జనసేన పార్టీ ఉనికి కోసమే జగనన్న కాలనీలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు దత్త పుత్రునిగా వ్యవ హరిస్తూ దీక్ష, దక్షత లేకుండా ముందుకెళుతూ దిగజారుడు రాజకీ యాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పేదల సంక్షే మమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి పనిచేస్తుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక కుట్ల కుటిల రాజకీయాలకు తెరలేపారన్నారు. నవరత్నాల్లో భాగంగా 30,25,000 ఇళ్లు మంజూరు చేశామని గుర్తు చేశారు. ఇప్ప టికే 21,20, 000 ఇళ్లు నిర్మాణ దశలో వున్నాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 244 చదరపు అడుగులు ఇస్తే వైసిపి ప్రభుత్వం 340 అడుగులు పెంచి ఇస్తోంద న్నారు. భూమి ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ఏమాత్రం వెనుకడుగు వేయ కుండా మహిళలకు సర్వ హక్కులతో కూడిన ఇంటి స్థల ం ఇస్తున్నామన్నారు. అంతే కా కుండా జగనన్న కాలనీలో అ న్ని మౌళిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 600 హా మీలు ఇచ్చి అబాసు పాలై తే కేవలం రెండు న్నర సం వత్సరాల్లోనే ఎన్నికల హామీలను 90 శాతం నెరవేర్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. పవన్‌కళ్యాణ్ జగనన్న కాలనీల సందర్శనకు వెళ్లి అబాసు పాలు కాకతప్పదని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో మున్సిప ల్‌మా జీచైర్మన్ రామలింగప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

వైద్యసేవలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న ముఖ్యమంత్రి జగన్

కదిరి, నవంబర్ 13, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మో హన ్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి కట్టుబడి వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నా రని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కదిరి మున్సిపాలిటి పరిధిలోని కుటాగుళ్ళలో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను అదివారం ఎమ్మెల్యే చేతుల మీ దుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణానికి మాజీ మున్సిపల్ చైర్మెన రమేష్‌రెడ్డి, కౌన్సిలర్లు మహమ్మద్, ఆవులస్వామిలు విశేషమైన కృషి చేసి భవనాన్ని వైద్యశాలను అందుబాటులోకి తీసుకువచ్చినందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సహకా రంతో మున్సిపల్ పరిధిలో 4 అర్బన్ హెల్త్ సెంటర్‌లు మంజూరు కాగా నేడు మొదటి భవనాన్ని ప్రారం భించామన్నారు. కదిరి నియో జకవర్గ వ్యాప్తంగా కదిరి ఏరియా వైద్యశాల నిర్మాణానికి 18 కోట్ల రూపాయలతో ఆధునిక వసతులతో కూడిన భవనాల ను నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పరికి నజిముని్నసా సాదిక్, మున్సి పల్ కమీషనర్ శ్రీహరిబాబు, సూపరిండెంట్ డాక్టర్ హుసేన్, వైస్ చైర్మెన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు మురళి, రంగారెడ్డి, ఖాసీం, కన్వీనర్ ఓ ం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పేదవాడికి మంచి చేయడం సీఎం జగన్ ధ్యేయం

- స్థలమిచ్చి ఇళ్లు కట్టించే బాధ్యత మేం తీసుకున్నారు - టీడీపీ హయాంలో ఇళ్లపై పవన్ ఎందుకు ప్రశ్నించలేదు..? - ప్రజలు సంతోషంగా ఉంటే ప్రతి పక్షాల కన్నీళ్లు - జగన్‌కు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేకే విమర్శలు - ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఆ పార్టీలకు ఓటమి ఖాయం - ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ - అమ్మవారి పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం

పెనుకొండ, నవంబర్ 13 ప్రభావార్త

.పేదవాడికి మంచి చేదయమే సీఎం జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. పేదవాడి సొంతింటి కల సాకారం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌పై విమర్శలు చేయడం తగదని హిత వు పలి కారు. ఆదివారం మండల పరిధిలోని అమ్మవారి పల్లి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్దిని ప్రతి ఇంటికి వివరిస్తూ బుక్‌లెట్లు అందజేశారు. స్తానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలతో ఆరాతీసి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవాడి సంక్షేమం కోసం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నాయన్నారు. పేద వాళ్లకు సొంతిళ్లు లేదన్న మాటే రాకు ండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి స్థలాలు ఇచ్చి ఇళ్లనిర్మాణాలు చేపడుతు న్నామన్నారు. అన్ని సదుపాయాలతో జగనన్న కాలనీలు రూపుదిద్దు కుంటున్నాయని అన్నారు. గతంలో ప్రభు త్వా లు ఇళ్ల నిర్మాణాలకు సబ్సిడిలు మాత్రమే ఇచ్చేవని, కానీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే స్థలాలు ఇచ్చి ఉచితంగా ఇళ్లు కట్టించే బాధ్యత తీసు కున్నారని తెలిపారు. ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతోషంగాఉంటే ప్రతిఎ క్షాలు మాత్రం ఏడుస్తున్నాయని విమర్శించారు. సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్ ఉండదని భావించి అడుగడుగునా సైంధవుల్లా అడ్డుపడుతున్నారని మండి పడ్డారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ, బిజేపి కలిసే ప్రభుత్వ ంలో ఉన్నయని, వారికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్ద తుగా ఉన్నారని గుర్తు చేశారు. ఆ ఐదేళ్ల పేద వాడికి స్థలాలు ఇవ్వాలని కానీ, ఇళ్లు కట్టించాలని కానీ చంద్ర బాబు ఆలో చించకపోతే పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించలేదని అన్నా రు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు, ఎంపిపి గీత రామ్మోహన్‌రెడ్డి, సర ్పంచు అశ్వర్థనారాయణ, శ్రీనివాసులు, పొగాకు రామచంద్ర, మండల పార్టీ కన్వీనర్‌నాగలూరు బాబు, పట్టణ కన్వీనర్ బోయ నరసింహులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు పాల్గొన్నారు.

వృద్ధురాలికి పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

ఉమ్రా యాత్ర విజయవంతం కావాలి - మేయర్ మహ్మద్ వసీం సలీమ్

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

ఉమ్రా యాత్రకు వెళ్లే వారి యాత్ర విజయవంతం కావాలి.. వారికి అలా ్లహ్ కృప లభించాలని నగర మేయర్ మహ్మద్ వసీం సలీమ్ ఆకాం క్షించారు. నగరంలోని 5వ రోడ్డులోని మహ్మదీయ మసీదులో ఉమ్రా యాత్రకు వెళ్తున్న వారికి ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు. వారి యాత్రలో వారి ప్రతి కోరిక పూర్తి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆర్గనైజర్ మహబూబ్ బా షా, కార్పోరేటర్లు ఇషాక్ రహంతుల్లా బాబా ఫకృద్దీన్, హఫీజ్ వాసిం, మౌ లానా ఇంతియాజ్, మసీదు ముతవల్లి షేక్ష, వైఎస్ఆర్ సిపి నాయకులు ఖాజా, మెహ్రాజ్, షేక్షావలి తది తరులు పాల్గొ న్నారు.

ఉమ్రా యాత్రికులతో మాట్లాడుతున్న మేయర్ వీసం

వైసీపీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

- జగనన్న కాలనీని పరిశీలించిన జనసేనపార్టీ శ్రేణులు

పామిడి, నవంబర్ 13 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యమని జగన్మోహన్‌రెడ్డి నవరత్నాలు వటి బూటకమని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ ద్వజ మెత్తారు. పట్టణ శివారు ప్రాంతంలోని జగనన్న కాలనీని పరిశీలించిన జనసేనపార్టీ శ్రేణులు పట్టాల పంపిణీ గృహనిర్మాణాలు ప్రారంభమై రెండేళ్ళు గడుస్తున్నప్పటికీ బేస్‌మట్టాలు, పునాదు, మద్యలో ఆగిన నిర్మాణాలు దర్శన మిస్తుండటంపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ నిరసన కార్యక్రమాన్ని చేప ట్టారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి హంగూ హార్భా టాలపై ఉన్నటువంటి శ్రద్ధ ప్రజాభ్యున్నతిపై లేదని జగనన్న కాలనీల్లో అభి వృద్ధి శూన్యంగా మారటమే ఇందుకు నిదర్శనం అన్నారు. పేదలందరికీ ఇళ్ళూ అంటూ 2020 డిసెంబర్‌లో పామిడిలో జగనన్న కాలనీ పేరిట నిరు పేదలకు ఇళ్ళపట్టాలను మంజూరు చేసిన ప్రభుత్వం రెండేళ్ళు పూర్తవుతున్నా అక్కడ కల్పించాల్సిన సౌకర్యాలను మరిచిందని ఫలితంగా ఆప్రాంతం అసాం ఘీక కార్యకాపాలకు నిలయంగా మారిందని ఆరోపించారు. నిరుపేదలకు ఇళ్ళపట్టాలను మంజూరు చేసి ప్రభుత్వమే గృహాలను నిర్మిస్తుందని ప్రకటించి న ముఖ్యమంత